అథ పఞ్చాధికశతతమః సర్గః

[అగస్త్యుడు వచ్చి యుద్ధములో జయము సంపాదించుటకు ఆదిత్యహృదయస్తోత్రమును పఠింపు మని రామునకు ఉపదేశించుట.]

మూ. తతో యుద్ధపరిశ్రాన్తం సమరే చిన్తయా స్థితమ్,
రావణం చాగ్రతో దృష్ట్వా యుద్ధాయ సముపస్థితమ్. 1
దైవతైశ్చ సమాగమ్య ద్రష్టుమభ్యాగతో రణమ్,
ఉపగమ్యాబ్రవీద్రామమగస్త్యో భగవాన్ ఋషిః. 2

ప్ర. అ. తతః=అటుపిమ్మట, దైవతైః=దేవతలతో, సమాగమ్య=కలిసి, రణమ్=యుద్ధమును, ద్రష్టుమ్=చూచుటకు, అభ్యాగతః=వచ్చిన, భగవాన్=భగవంతుడైన, అగస్త్యః ఋషిః=అగస్త్యమహర్షి, యుద్ధపరిశ్రాన్తమ్=యుద్ధమునందు అలసిన, యుద్ధాయ=యుద్ధముకొరకు, సముపస్థితమ్=వచ్చి ఉన్న, రావణమ్=రావణుణ్ణి, అగ్రతః=ఎదుట, దృష్ట్వా=చూచి, సమరే=యుద్ధమునందు, చిన్తయా=చింతతో, స్థితమ్=ఉన్న, రామమ్=రాముణ్ణి, ఉపగమ్య=సమీపించి, అబ్రవీత్=పలికెను.

తా. యుద్ధమును చూచుటకై దేవతలతో కలిసి వచ్చిన భగవంతుడైన అగస్త్యమహర్షి, అప్పుడు, యుద్ధముచేసి అలసి, యుద్ధమునకై వచ్చి ఎదుట ఉన్న రావణుని చూచి యుద్ధరంగములో చింతాక్రాంతుడై ఉన్న రాముని దగ్గరకు వెళ్లి ఇట్లు పలికెను. 1, 2

మూ. రామ రామ మహాబాహో శృణు గుహ్యం సనాతనమ్,
యేన సర్వానరీన్వత్స సమరే విజయిష్యసే. 3

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గల, రామ రామ=ఓ! రామా! సనాతనమ్=నిత్యమైన, గుహ్యమ్=రహస్యమును, శృణు=వినుము. వత్స=నాయనా! యేన=దేనిచేత, సమరే=యుద్ధమునందు, సర్వాన్=సమస్తమైన, అరీన్=శత్రువులను, విజయిష్యసే=జయించగలవో.

తా. గొప్ప బాహువులు గల నాయనా! ఓ! రామా! రామా! నిత్యమైన ఒక రహస్యమైన స్తోత్రమును వినుము. దీనిచేత యుద్ధములో సర్వశత్రువులను జయించగలవు. 3

మూ. ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్,
జయావహం జపేన్నిత్యమక్షయ్యం పరమం శివమ్. 4
సర్వమఙ్గలమఙ్గల్యం సర్వపాపప్రణాశనమ్,
చిన్తాశోకప్రశమనమాయుర్వర్ధనముత్తమమ్. 5

ప్ర. అ. పుణ్యమ్=పుణ్యప్రదము, సర్వశత్రువినాశనమ్=సకల శత్రువులను నశింపచేయునది, జయావహమ్=జయమును ఇచ్చునది, అక్షయ్యమ్=క్షయము లేని ఫలమును ఇచ్చేది, పరమం శివమ్=మిక్కిలి పావనము, సర్వమఙ్గలమఙ్గల్యమ్=అన్ని మంగళకరములలోను మంగళకరమైనది, సర్వపాపప్రణాశనమ్=సకల పాపములను నశింపచేసేది, చిన్తాశోకప్రశమనమ్=చింతను శోకమును శాంతింపచేసేది, ఉత్తమమ్=ఉత్తమమైన, ఆయుర్వర్ధనమ్=ఆయుస్సును వృద్ధిపొందించునదీ అయిన, ఆదిత్యహృదయమ్=ఆదిత్యుని హృదయములో (మధ్యయందు) ఉన్న బ్రహ్మను ప్రతిపాదించుటచేత ఆదిత్యహృదయ మను పేరు గల స్తోత్రమును, నిత్యమ్=ఎల్లప్పుడూ, జపేత్=జపించవలెను.

తా. పుణ్యప్రదమైన ఆదిత్యహృదయస్తోత్రమును నిత్యము జపించవలెను. ఇది సకలశత్రువులను నశింపచేయును. జయము నిచ్చును. అక్షయమైన ఫలమును ఇచ్చును. చాల పవిత్రమైనది. మంగళప్రదములైన అన్ని స్తోత్రాదులలోను ఇది అధిక మంగళప్రదము. సకలపాపములను తొలగించును. చింతను, శోకమును శాంతింపచేయును. ఆయుస్సును వృద్ధిపొందించు ఉత్తమసాధనము. 4, 5

మూ. రశ్మిమన్తం సముద్యన్తం దేవాసురనమస్కృతమ్,
పూజయస్వ వివస్వన్తం భాస్కరం భువనేశ్వరమ్. 6

ప్ర. అ. రశ్మిమన్తమ్=ప్రశస్తమైన కిరణములు కలవాడు, సముద్యన్తమ్=ఉదయించుచున్నవాడు, దేవాసురనమస్కృతమ్=దేవతలచేతను అసురులచేతను నమస్కరించబడినవాడు, వివస్వన్తమ్=ఇతరతేజస్సులను కప్పివేయువాడు, భాస్కరమ్=కాంతిని చేయువాడు (ఇచ్చువాడు), భువనేశ్వరమ్=లోకములకు నియామకుడు అయిన సూర్యుణ్ణి, పూజయస్వ=పూజించుము.

తా. సూర్యుడుప్రశస్తములైన కిరణములు గలవాడు, ఉదయపర్వతమునందు ఉదయించువాడు, (లోకులను తమ తమ పనులలో ప్రవర్తింపచేయువాడు అని కొందరు వ్యాఖ్యాతలు); దేవతలచేత అసురుల చేత కూడ నమస్కరింపబడినవాడు. తన తేజస్సుచే ఇతర తేజస్సులను కప్పివేయువాడు. కాంతిని ఇచ్చువాడు. సర్వలోకములను నియమించువాడు. అట్టి సూర్యుణ్ణి ఆరాధింపుము.

వి. ఈ విశేషణములకు "నమః" చేర్చుటచే నమస్కారార్చనమంత్రములు ఏర్పడు నని కొందరు వ్యాఖ్యాతలు వ్రాసిరి.

1. రశ్మిమతే నమః 2. సముద్యతే నమః 3. దేవాసురనమస్కృతాయ నమః 4. వివస్వతే నమః 5. భాస్కరాయ నమః 6. భువనేశ్వరాయ నమః6

మూ. సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః,
ఏష దేవాసురగణాన్ లోకాన్ పాతి గభస్తిభిః. 7

ప్ర. అ. ఏషః=ఇతడు, సర్వదేవాత్మకః=సకల దేవతాస్వరూపుడు, తేజస్వీ=గొప్ప తేజస్సు కలవాడు, రశ్మిభావనః=కిరణములచేత లోకములను అనుభవింపచేయువాడు అనగా రక్షించువాడు, ఏషః=ఇతడు, గభస్తిభిః=కిరణములచేత, దేవాసురగణాన్=దేవాసురగణములను, లోకాన్=జనులను, పాతి=రక్షించును.

తా. ఇతడు సర్వదేవతాస్వరూపుడు; గొప్ప తేజస్సు కలవాడు. కిరణములచేత లోకులను రక్షించువాడు. ఈ సూర్యుడు కిరణములచేత దేవగణములను అసురగణములను, జనులను రక్షించుచున్నాడు.

7. సర్వదేవాత్మకాయ నమః 8. తేజస్వినే నమః 9. రశ్మిభావనాయ నమః 10. దేవాసురగణలోకపాలాయ నమః 7

మూ. ఏష బ్రహ్మా చ విష్ణుశ్చ శివః స్కన్దః ప్రజాపతిః,
మహేన్ద్రో ధనదః కాలో యమః సోమో హ్యపాంపతిః. 8

ప్ర. అ. ఏషః=ఇతడు, బ్రహ్మా చ=బ్రహ్మదేవుడు, విష్ణుశ్చ=విష్ణువు, శివః=శివుడు, స్కన్దః=కుమారస్వామి. ప్రజాపతిః=ప్రజాపతి (తొమ్మండుగురు ప్రజాపతులు). మహేన్ద్రః=మహేంద్రుడు, ధనదః=కుబేరుడు, కాలః=కాలము, యమః=యముడు, సోమః=చంద్రుడు, అపాంపతిః=జలాధిష్ఠానదేవతయైన వరుణుడు.

తా. ఈ సూర్యుడే బ్రహ్మదేవుడు; విష్ణువు; స్కందుడు; నవప్రజాపతులు; కుబేరుడు; కాలపురుషుడు; యముడు; సోముడు; వరుణుడు.

11. బ్రహ్మణే నమః 12. విష్ణవే నమః 13. శివాయ నమః 14. స్కన్దాయ నమః 15. ప్రజాపతయే నమః 16. మహేన్ద్రాయ నమః 17. ధనదాయ నమః 18. కాలాయ నమః 19. యమాయ నమః 20. సోమాయ నమః 21. అపాం పతయే నమః. 8

మూ. పితరో వసవః సాధ్యా అశ్వినౌ మరుతో మనుః,
వాయుర్వహ్నిః ప్రజాః ప్రాణ ఋతుకర్తా ప్రభాకరః. 9

ప్ర. అ. పితరః=పితృదేవతలు, వసవః=అష్టవసువులు, సాధ్యాః=సాధ్యులు, అశ్వినౌ=అశ్వినీదేవతలు, మరుతః=నలభైతొమ్మండుగురు మరుత్తులు, మనుః=మనువు, వాయుః=వాయువు, వహ్నిః=అగ్ని, ప్రజాః=ప్రజలు, ప్రాణః=ప్రాణవాయువు, ఋతుకర్తా=ఋతువులను ఏర్పరచువాడు, ప్రభాకరః=కాంతిని

చేయువాడు (ఇచ్చువాడు).

తా. పితృదేవతలు, వసువులు, సాధ్యులు, అశ్వినీదేవతలు, మరుత్తులు, మనువు, వాయువు, అగ్ని, ప్రజలు, ప్రాణవాయువు - ఇవన్నీ సూర్యుడే. ఇతడు ఋతువులను నిర్మించును. కాంతిని ఇచ్చును.

22. పితృదేవతాయై నమః, 23. వసుమూర్తయే నమః, 24. సాధ్యమూర్తయే నమః, 25. అశ్విమూర్తయే నమః, 26. మరున్మూర్తయే నమః, 27. మనవే నమః, 28. వాయుమూర్తయే నమః, 29. వహ్నయే నమః, 30. ప్రజారూపాయ నమః, 31. ప్రాణాయ నమః, 32. ఋతుకర్త్రే నమః, 33. ప్రభాకరాయ నమః. 9

మూ. ఆదిత్యః సవితా సూర్యః ఖగః పూషా గభస్తిమాన్,
సువర్ణసదృశో భానుర్హిరణ్యరేతా దివాకరః. 10

ప్ర. అ. ఆదిత్యః=అదితి కుమారుడు లేదా అఖండమైన భూమికి అధిపతి, సవితా=జగత్తును సృష్టించువాడు, సూర్యః=జనులను కర్మలయందు ప్రేరేపించువాడు, ఖగః=ఆకాశమునందు సంచరించువాడు, పూషా=జగత్తును వర్షముచేత పోషించువాడు, గభస్తిమాన్=కిరణములు గలవాడు, సువర్ణసదృశః=బంగారముతో సమానుడు (బంగారువర్ణము గలవాడు), భానుః=ప్రకాశించువాడు, హిరణ్యరేతాః=బంగారము రేతస్సుగా గలవాడు, (బంగారు బ్రహ్మాండమును సృజించినవాడు), దివాకరః=పగలును చేయువాడు.

తా. అదితికుమారుడు. జగత్తు సృష్టించినవాడు. జనులను తమ తమ పనులలో ప్రేరేపించువాడు. ఆకాశమునందు సంచరించువాడు. జగత్తును వర్షాదులచేత పోషించువాడు. కిరణములు గలవాడు. బంగారు రంగు గలవాడు. ప్రకాశించువాడు, బంగారు రేతస్సు గలవాడు, పగలు కల్పించువాడు.

34. ఆదిత్యాయ నమః, 35. సవిత్రే నమః, 36.సూర్యాయ నమః, 37.ఖగాయ నమః, 38.పూష్ణే నమః, 39.గభస్తిమతే నమః, 40. సువర్ణసదృశాయ నమః, 41.భానవే నమః, 42.హిరణ్యరేతసే నమః, 43.దివాకరాయ నమః, 10

మూ. హరిదశ్వః సహస్రార్చిః సప్తసప్తిర్మరీచిమాన్,
తిమిరోన్మథనః శమ్భుస్త్వష్టా మార్తణ్డకోఽంశుమాన్. 11

ప్ర. అ. హరిదశ్వః=ఆకుపచ్చని గుఱ్ఱములు గలవాడు, సహస్రార్చిః=వెయ్యి కిరణములు గలవాడు, సప్తసప్తిః=సప్త అను పేరు గల గుఱ్ఱము గలవాడు (అని, గోవిందరాజు) ఏడు గుఱ్ఱములు గలవాడు, మరీచిమాన్=కిరణములు గలవాడు, తిమిరోన్మథనః=చీకటిని నశింపచేయువాడు, శమ్భుః=సుఖమునకు ఉత్పత్తి స్థానమైనవాడు, త్వష్టా=అన్ని రూపములను చెక్కి సన్నము చేసేవాడు (సంహారకుడు),

మార్తణ్డకః=బ్రహ్మాండము మరణించిన పిమ్మట మరల దాని సృష్టికై మరల ఆవిర్భవించిన వాడు, అంశుమాన్=కిరణములు గలవాడు.

తా. సూర్యుని అశ్వములు ఆకుపచ్చనివి. వేయి కిరణములు గలవాడు. ఏడు గుఱ్ఱములు, కిరణములు, గలవాడు. చీకటిని నశింపచేయువాడు. సుఖమును ఇచ్చువాడు. ప్రాణులను సంహరించువాడు. బ్రహ్మాండమును ప్రలయానంతరము మరల సృజించువాడు. కిరణములు గలవాడు.

44. హరిదశ్వాయ నమః, 45. సహస్రార్చిషే నమః; 46. సప్తసప్తయే నమః, 47.మరీచిమతే నమః, 48.తిమిరోన్మథనాయ నమః, 49.శంభవే నమః, 50.త్వష్ట్రే నమః, 51.మార్తణ్డకాయ నమః, 52.అంశుమతే నమః, 11

మూ. హిరణ్యగర్భః శిశిరస్తపనోఽహస్కరో రవిః,
అగ్నిగర్భోఽదితేః పుత్రః శఙ్ఖః శిశిరనాశనః. 12

ప్ర. అ. హిరణ్యగర్భః=సకల జగదుత్పత్తి స్థితిలయకర్తయైన బ్రహ్మవిష్ణు రుద్రరూపుడు. ["భగవతే హిరణ్యగర్భాయ నమః" అను ద్వాదశాక్షరి ఆదిత్య హృదయరహస్య మని వ్యాఖ్యాతలు వ్రాసినారు.] శిశిరః= తాపత్రయతప్తుల తాపమును పోగొట్టు చల్లనివాడు, తపనః=వేడి కలిగించువాడు, అహస్కరః=పగటిని చేయువాడు, రవిః=అందరిచేత స్తుతింపబడువాడు, అగ్నిగర్భః=అగ్ని గర్భమునందు గలవాడు. అదితేః=అదితియొక్క, పుత్రః=పుత్రుడు, శఙ్ఖః=సాయంకాలమునందు స్వయముగానే శాంతించువాడు, శిశిరనాశనః=మంచును నశింపచేయువాడు.

తా. సూర్యుడు బ్రహ్మవిష్ణురుద్రరూపుడు, చల్లనివాడు, తపింపచేయు వాడు, పగటిని కల్పించువాడు. స్తుతింపబడువాడు, అగ్ని గర్భమునందు గలవాడు, అతిది పుత్రుడు, శాంతించువాడు, శిశిరమును నశింపచేయువాడు.

53. హిరణ్యగర్భాయ నమః, 54. శిశిరాయ నమః, 55. తపనాయ నమః, 56. అహస్కరాయ నమః, 57. రవయే నమః, 58. అగ్నిగర్భాయ నమః, 59. అదితేః పుత్రాయ నమః, 60. శఙ్ఖాయ నమః, 61. శిశిరనాశనాయ నమః. 12

మూ. వ్యోమనాథస్తమోభేదీ ఋగ్యజుఃసామపారగః,
ఘనవృష్టిరపాం మిత్రో విన్ధ్యవీథీప్లవంగమః. 13

ప్ర. అ. వ్యోమనాథః=ఆకాశమునకు ప్రభువు, తమోభేదీ=రాహువును భేదించువాడు, ఋగ్యజుఃసామపారగః=ఋగ్యజుః సామవేదముల పారమును పొందినవాడు, ఘనవృష్టిః=అధికమైన వర్షము గలవాడు, అపామ్=జలములకు, మిత్రః=మిత్రుడు, విన్ధ్యవీథీప్లవంగమః=ఆకాశమార్గమునందు శీఘ్రముగా వెళ్లువాడు.

తా. సూర్యుడు ఆకాశమునకు ప్రభువు. రాహువును భేదించువాడు.

ఋగ్యజుఃసామవేదముల పారమును పొందినవాడు. అధికమైన వర్ష మిచ్చువాడు. ఉదకమునకు మిత్రుడు. ఆకాశమున శీఘ్రముగా సంచరించువాడు.

62. వ్యోమనాథాయ నమః, 63. తమోభేదినే నమః, 64. ఋగ్యజుఃసామపారగాయ నమః, 65. ఘనవృష్టయే నమః, 66. అపాంమిత్రాయ నమః, 67. విన్ధ్యవీథీప్లవంగమాయ నమః. 13

మూ. ఆతపీ మణ్డలీ మృత్యుః పిఙ్గలః సర్వతాపనః,
కవిర్విశ్వో మహాతేజా రక్తః సర్వభవోద్భవః. 14

ప్ర. అ. ఆతపీ=ఎండగలవాడు, మణ్డలీ=మండలము గలవాడు, మృత్యుః=శత్రువులకు మృత్యువు, పిఙ్గలః=ఎఱ్ఱని రంగు గలవాడు, సర్వతాపనః=అన్నింటినీ అందరినీ తపింపచేయువాడు, కవిః=పండితుడు, విశ్వః=ప్రపంచమును నడుపువాడు, మహాతేజాః=గొప్ప తేజస్సు గలవాడు, రక్తః=అందరియందు అనురాగము గలవాడు, సర్వభవోద్భవః=అందరి సంసారమునకు ఉత్పత్తి స్థానమైనవాడు.

తా. సూర్యుడు ఎండ ఇచ్చువాడు. మండలము గలవాడు. శత్రు సంహారకుడు. ఉదయసమయమున ఎఱ్ఱగా నుండువాడు. అందరికీ తాపము కలిగించువాడు. పండితుడు. ప్రపంచ వ్యవహారము నడుపువాడు. గొప్ప తేజస్సు గలవాడు. అందరియందు ప్రేమ గలవాడు. అందరి సంసారానికీ కారణభూతుడు. 68. ఆతపినే నమః, 69. మణ్డలినే నమః, 70. మృత్యవే నమః, 71. పిఙ్గలాయ నమః, 72. సర్వతాపనాయ నమః, 73. కవయే నమః, 74. విశ్వాస్మై నమః, 75. మహాతేజసే నమః, 76. రక్తాయ నమః, 77. సర్వభవోద్భవాయ నమః. 14

మూ. నక్షత్రగ్రహతారాణామధిపో విశ్వభావనః,
తేజసామపి తేజస్వీ ద్వాదశాత్మన్నమోఽస్తు తే. 15

ప్ర. అ. నక్షత్రగ్రహతారాణామ్=అశ్విన్యాదినక్షత్రములకు, గ్రహములకు, తారలకు అధిపతి, విశ్వభావనః=ప్రపంచమును స్థాపించినవాడు, తేజసామపి=అగ్న్యాదితేజస్సులలో కూడ, తేజస్వీ=అధికతేజస్సు కలవాడు, అట్టి సూర్యునకు నమస్కారము, ద్వాదశాత్మన్=పన్నెండు రూపములు గలవాడా, తే=నీకు, నమః=నమస్కారము, అస్తు=అగుగాక. సూర్యునకు పన్నెండు మూర్తులు ఉన్నట్లు.

"ఇన్ద్రో ధాతా భగః పూషా మిత్రోఽథ వరుణోఽర్యమా,
అర్చిర్వివస్వాన్ త్వష్టా చ సవితా విష్ణురేవ చ."

ఇత్యాదిస్మృతివాక్యములు చెప్పుచున్నవి.

తా. సూర్యుడు, అశ్విన్యాది నక్షత్రములకు, చంద్రాది గ్రహములకు,

తారలకు అధిపతి. జగత్తునకు స్థాపకుడు. అగ్న్యాదితేజస్సులమధ్య అధికతేజస్సు గలవాడు. అట్టి సూర్యునకు నమస్కారము. ఓ! ద్వాదశస్వరూపములు గలవాడా! నీకు నమస్కారము.

78. నక్షత్రగ్రహతారాధిపాయ నమః, 79. విశ్వభావనాయ నమః, 80. తేజసామపి తేజస్వినే నమః, 81. ద్వాదశాత్మనే నమః. 15

మూ. నమః పూర్వాయ గిరయే పశ్చిమాయాద్రయే నమః,
జ్యోతిర్గణానాం పతయే దినాధిపతయే నమః. 16

ప్ర. అ. పూర్వాయ గిరయే=పూర్వపర్వతస్వరూపునకు, నమః=నమస్కారము, పశ్చిమాయ అద్రయే=పశ్చిమపర్వతరూపునకు, నమః=నమస్కారము, దినాధిపతయే=దినముయొక్క అధిపతికి, నమః=నమస్కారము.

తా. పూర్వ(తూర్పు) పర్వతరూపునకు నమస్కారము. పశ్చిమపర్వతరూపునకు నమస్కారము. జ్యోదిర్గణముల అధిపతికి నమస్కారము. దినాధిపతికి నమస్కారము.

82. పూర్వాయ గిరయే నమః, 83. పశ్చిమాద్రయే నమః, 84. జ్యోతిర్గణానాం పతయే నమః, 85. దినాధిపతయే నమః. 16

మూ. జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః,
నమో నమః సహస్రాంశో ఆదిత్యాయ నమో నమః. 17

ప్ర. అ. జయాయ=ఉపాసకులకు జయము నిచ్చువానికి, జయభద్రాయ=జయమును (ఉన్నతిని) భద్రమును ఇచ్చువానికి, హర్యశ్వాయ=ఆకు పచ్చని గుఱ్ఱములు గలవానికి, నమః నమః=నమస్కారము, నమస్కారము, ఆదిత్యాయ=ఆదిత్యునకు, నమః నమః=నమస్కారము, నమస్కారము.

తా. ఉపాసకులకు విజయమును, ఉన్నతిని, క్షేమమును (మంగళమును) ఇచ్చువాడు, ఆకుపచ్చని గుఱ్ఱములు గలవాడు అయిన సూర్యునకు నమస్కారము, నమస్కారము. వేయి కిరణములు కలవాడా! నమస్కారము నమస్కారము. ఆదిత్యునకు నమస్కారము.

86. జయాయ నమః, 87. జయభద్రాయ నమః, 88. హర్యశ్వాయ నమః, 89. సహస్రాంశవే నమః, 90. ఆదిత్యాయ నమః, 17

మూ. నమ ఉగ్రాయ వీరాయ సారఙ్గాయ నమో నమః,
నమః పద్మప్రబోధాయ ప్రచణ్డాయ నమోఽస్తు తే. 18

ప్ర. అ. ఉగ్రాయ=శత్రువులకు ఉగ్రుడైన, వీరాయ=ప్రాణులను అనేకవిధముల ప్రేరేపించువానికి, నమః=నమస్కారము, సారఙ్గాయ=శీఘ్రముగా ప్రయాణము

చేయువానికి, నమః నమః=నమస్కారము, నమస్కారము. పద్మప్రబోధాయ=పద్మములను వికసింపచేయువానికి, నమః=నమస్కారము, ప్రచణ్డాయ=తీక్ష్ణుడవైన, తే=నీకు, నమః=నమస్కారము, అస్తు=అగుగాక.

తా. ఉగ్రునకు నమస్కారము. వీరునకు నమస్కారము. శీఘ్రముగా వెళ్లువానికి నమస్కారము, నమస్కారము. పద్మములను వికసింపచేయువానికి నమస్కారము. తీక్ష్ణమైన నీకు నమస్కారము.

91. ఉగ్రాయ నమః, 92. వీరాయ నమః, 93. సారఙ్గాయ నమః, 94. పద్మప్రబోధాయ నమః, 95. ప్రచణ్డాయ నమః. 18

మూ. బ్రహ్మేశానాచ్యుతేశాయ సూర్యాయాదిత్యవర్చసే,
భాస్వతే సర్వభక్షాయ రౌద్రాయ వపుషే నమః. 19

ప్ర. అ. బ్రహ్మేశానాచ్యుతేశాయ=బ్రహ్మ - ఈశ్వర - అచ్యుతరూపునకు, సూర్యాయ=సూర్యునకు, ఆదిత్యవర్చసే=ఆదిత్యరూపమైన కాంతి గలవానికి, భాస్వతే=కాంతిగలవానికి, సర్వభక్షాయ=సర్వసంహారకుడైన, రౌద్రాయ వపుషే=రౌద్రదేహము కలవానికి, నమః=నమస్కారము.

తా. బ్రహ్మ - విష్ణు - శివాత్మకునకు, సూర్యునకు, ఆదిత్యరూపమైన తేజస్సు కలవానికి, కాంతి గలవానికి, సర్వసంహారము చేయువానికి, రౌద్ర రూపము గలవానికి నమస్కారము.

96. బ్రహ్మేశానాచ్యుతేశాయ నమః, 97. సూర్యాయ నమః, 98. ఆదిత్యవర్చసే నమః, 99. భాస్వతే నమః, 100. సర్వభక్షాయ నమః, 101. రౌద్రవపుషే నమః, 19

మూ. తమోఘ్నాయ హిమఘ్నాయ శత్రుఘ్నాయామితాత్మనే,
కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాం పతయే నమః. 20

ప్ర. అ. తమోఘ్నాయ=చీకటిని నశింపచేయువానికి, హిమఘ్నాయ=మంచును నశింపచేయువానికి, శత్రుఘ్నాయ=శత్రువులను నశింపచేయువానికి, అమితాత్మనే=ఇంత అని ఇట్టి దని కొలిచి చెప్ప శక్యముకాని స్వరూపము కలవానికి, కృతఘ్నఘ్నాయ=కృతఘ్నులను సంహరించువానికి, దేవాయ= ప్రకాశించువానికి, జ్యోతిషామ్=జ్యోతిస్సుల, పతయే=అధిపతికి, నమః=నమస్కారము.

తా. చీకటిని, మంచును, శత్రువులను, కృతఘ్నులను నశింపచేయువానికి, అపరిచ్ఛిన్నమైన స్వరూపము కలవానికి, ప్రకాశించుచున్నవానికి, జ్యోతిస్సుల అధిపతికి నమస్కారము.

102. తమోఘ్నాయ నమః, 103. హిమఘ్నాయ నమః, 104.

శత్రుఘ్నాయ నమః, 105. అమితాత్మనే నమః, 106. కృతఘ్నఘ్నాయ నమః, 107. దేవాయ నమః, 108. జ్యోతిషాం పతయే నమః. 20

మూ. తప్తచామీకరాభాయ హరయే విశ్వకర్మణే,
నమస్తమోభినిఘ్నాయ రుచయే లోకసాక్షిణే. 21

ప్ర. అ. తప్తచామీకరాభాయ=కరిగించిన బంగారము వంటి కాంతి కలవానికి, హరయే=అజ్ఞానమును హరించువానికి, విశ్వకర్మణే=జగత్తును సృష్టించిన వానికి, తమోభినిఘ్నాయ=చీకటిని తొలగించువానికి, రుచయే=ప్రకాశస్వరూపునకు, లోకసాక్షిణే=లోకుల పుణ్యపాపములకు సాక్షియైనవానికి, నమః=నమస్కారము.

తా. కాల్చిన బంగారము వంటి కాంతి కలవానికి, హరికి, విశ్వస్రష్టకు, తమోవినాశకునకు, ప్రకాశస్వరూపునకు, లోకసాక్షికి నమస్కారము.

109. తప్తచామీకరాభాయ నమః, 110. హరయే నమః, 111. విశ్వకర్మణే నమః, 112. తమోభినిఘ్నాయ నమః, 113. రుచయే నమః, 114. లోకసాక్షిణే నమః. 21

మూ. నాశయత్యేష వై భూతం తదేవ సృజతి ప్రభుః,
పాయత్యేష తపత్యేష వర్షత్యేష గభస్తిభిః. 22

ప్ర. అ. ప్రభుః=ప్రభువైన, ఏషః వై=ఈ సూర్యుడే, భూతమ్=జగత్తును, నాశయతి=నశింపచేయును, తదేవ=దానినే, సృజతి=సృష్టించును, ఏషః=ఇతడు, గభస్తిభిః=కిరణములచేత, పాయతి=ఎండింపచేయును, ఏషః=ఇతడు, తపతి=తపింపచేయును, ఏషః=ఇతడు, వర్షతి=వర్షించును.

తా. ప్రభువైన ఇతడే జగత్తును ప్రళయకాలమునందు నశింపచేయును, దానినే సృష్టించును. ఇతడు కిరణములచేత శుష్కింపచేయును; తపింపచేయును; వర్షించును.

115. భూతనాశాయ నమః, 116. భూతస్రష్ట్రే నమః, 117. ప్రభవే నమః, 118. పాయతే నమః, 119. తపతే నమః, 120. వర్షతే నమః. 22

మూ. ఏష సుప్తేషు జాగర్తి భూతేషు పరినిష్ఠితః,
ఏష చైవాగ్నిహోత్రం చ ఫలం చైవాగ్నిహోత్రిణామ్. 23

ప్ర. అ. ఏషః=ఇతడు, భూతేషు=ప్రాణులు, సుప్తేషు=నిద్రించుచుండగా, పరినిష్ఠితః=వాటిలో ఉన్నవాడై, జాగర్తి=మెలకువగా ఉండును. ఏషః చైవ=ఇతడే, అగ్నిహోత్రం చ=అగ్నిహోత్రము; అగ్నిహోత్రిణామ్=అగ్నిహోత్రముచేయువారియొక్క, ఫలం చ=ఫలము కూడ.

తా. అన్ని ప్రాణులూ నిద్రించుచుండగా ఇతడు వాటిలో అంతరాత్మ రూపమున ఉండి మేల్కొని ఉండును. ఇతడే అగ్నిహోత్రము, అగ్నిహోత్రము చేయువారికి ఫలము నిచ్చువాడు.

121. సుప్తేషు జాగ్రతే నమః, 122. భూతేషు పరినిష్ఠితాయ నమః, 123. అగ్నిహోత్రాయ నమః, 124. అగ్నిహోత్రఫలప్రదాయ నమః. 23

మూ. దేవాశ్చ క్రతవశ్చైవ క్రతూనాం ఫలమేవ చ,
యాని కృత్యాని లోకేషు సర్వేషు పరమప్రభుః. 24

ప్ర. అ. దేవాః=దేవతలు, క్రతవశ్చైవ=క్రతువులు, క్రతూనామ్=క్రతువుల యొక్క, ఫలమేవ చ=ఫలము, ఇతడే. సర్వేషు=సమస్తమైన, లోకేషు=లోకముల యందు, యాని=ఏ, కృత్యాని=కృత్యములు గలవో, వాటియందు, పరమప్రభుః=చాల సమర్థుడు.

తా. దేవతలు, క్రతువులు, క్రతువుల ఫలమూ కూడ సూర్యుడే. లోకములో ఉన్న సమస్తకృత్యముల (యజ్ఞయాగాదుల) విషయమున మిక్కిలి సమర్థుడు ఇతడే.

125. పరమసమర్థాయ భగవతే బ్రహ్మణే నమః. ఈ నూటఇరవైయైదూ భగవత్పూజారహస్యనామమంత్రము లని ఒక వ్యాఖ్యాత చెప్పినారు. మరొక వ్యాఖ్యాత అభిప్రాయము ప్రకారము "(7) శ్లోకం మొదలు "లోకసాక్షిణే" అను పదము అంతమునందు గల శ్లోకమువరకు (21) ఉన్న శ్లోకములలోని 108 నామములు ఆదిత్యహృదయస్తోత్రనామమంత్రములు. 24

మూ. ఏనమాపత్సు కృచ్ఛ్రేషు కాన్తారేషు భయేషు చ,
కీర్తయన్ పురుషః కశ్చిన్నావసీదతి రాఘవ. 25

ప్ర. అ. రాఘవ=రామా! ఏనమ్=ఈ ఆదిత్యుణ్ణి, ఆపత్సు=ఆపదలయందు, కృచ్ఛ్రేషు=కష్టములలోను, కాన్తారేషు=దుర్గమమార్గములయందు, భయేషు=భయని మిత్తములందు, కీర్తయన్=కీర్తించుచున్న, పురుషః=పురుషుడు, కశ్చిత్=ఎవ్వడూ, నావసీదతి=నశించడు.

తా. రామా! ఆపదలలోను, దుర్గమప్రదేశములలోను, భయసమయము లలోను ఈ ఆదిత్యుణ్ణి కీర్తించు ఏ మానవుడూ నశించడు. 25

మూ. పూజయస్వైనమేకాగ్రో దేవదేవం జగత్పతిమ్,
ఏతత్త్రిగుణితం జప్త్వా యుద్ధేషు విజయిష్యసి. 26

ప్ర. అ. జగత్పతిమ్=జగత్తుకు ప్రభువు, దేవదేవమ్=దేవతలకు దేవుడూ అయిన, ఏనమ్=ఈ సూర్యుణ్ణి, ఏకాగ్రః=ఏకాగ్రచిత్తముకలవాడవై, పూజయస్వ=పూ

జించుము. ఏతత్=దీనిని, త్రిగుణితమ్=మూడు పర్యాయములు, జప్త్వా=జపించి, యుద్ధేషు=యుద్ధములయందు, విజయిష్యసి=జయించగలవు.

తా. జగత్తునకు ప్రభువైన ఈ దేవదేవుణ్ణి ఏకాగ్రచిత్తముతో పూజించుము. ఈ ఆదిత్య హృదయమును మూడు పర్యాయములు జపించినచో యుద్ధములలో జయము పొందగలవు. 26

మూ. అస్మిన్ క్షణే మహాబాహో రావణం త్వం వధిష్యసి,
ఏవముక్త్వా తతోఽగస్త్యో జగామ స యథాగతమ్. 27

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు కలవాడా! అస్మిన్=ఈ, క్షణే=క్షణమునందు, త్వమ్=నీవు, రావణమ్=రావణుణ్ణి, వధిష్యసి=చంపగలవు. అగస్త్యః=అగస్త్యుడు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, తతః=పిమ్మట, యథాగతమ్=వచ్చిన విధముగానే, జగామ=వెళ్లిపోయెను.

తా. ఓ! మహాబాహూ! నీవు ఈ క్షణమునందే రావణుణ్ణి చంపగలవు. అగస్త్యు డీ విధముగా పలికి వచ్చిన విధముగానే వెళ్లిపోయెను. 27

మూ. ఏతచ్ఛ్రుత్వా మహాతేజా నష్టశోకోఽభవత్తదా,
ధారయామాస సుప్రీతో రాఘవః ప్రయతాత్మవాన్.. 28

ప్ర. అ. తదా=అప్పుడు, మహాతేజాః=గొప్ప తేజస్సు గల రాముడు, ఏతత్=దీనిని, శ్రుత్వా=విని, నష్టశోకః=నశించిన శోకము గలవాడు, అభవత్=ఆయెను. రాఘవః=రాముడు, సుప్రీతః=చాల సంతోషించినవాడై, ప్రయతాత్మవాన్=నిశ్చలమైన మనస్సు కలవాడై, ధారయామాస=ధరించెను.

తా. గొప్ప తేజస్సు గల రాముడు అప్పుడు అది విని శోకమును విడిచిపెట్టెను. రాముడు చాల సంతోషించి, నిశ్చలమైన మనస్సుతో ఆ మంత్రమును ధరించెను. 28

మూ. ఆదిత్యం ప్రేక్ష్య జప్త్వా తు పరం హర్షమవాప్తవాన్,
త్రిరాచమ్య శుచిర్భూత్వా ధనురాదాయ వీర్యవాన్, 29
రావణం ప్రేక్ష్య హృష్టాత్మా యుద్ధార్థం సముపాగమత్.
సర్వయత్నేన మహతా వధే తస్య ధృతోఽభవత్. 30

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన రాముడు, ఆదిత్యమ్=సూర్యుణ్ణి, ప్రేక్ష్య=చూచి, త్రిః=మూడుపర్యాయములు, ఆచమ్య=ఆచమనము చేసి, శుచిః=పవిత్రుడు, భూత్వా=అయి, జప్త్వా=జపించి, పరమ్=గొప్ప, హర్షమ్=సంతోషమును, అవాప్తవాన్=పొందెను. ధనుః=ధనస్సును, ఆదాయ=గ్రహించి,

రావణమ్=రావణుణ్ణి, ప్రేక్ష్య=చూచి, హృష్టాత్మా=సంతోషించిన మనస్సు గలవాడై, యుద్ధార్థమ్=యుద్ధముకొరకు, సముపాగమత్=వచ్చెను. మహతా=గొప్పదైన, సర్వయత్నేన=సకల ప్రయత్నముచేత, తస్య=వానియొక్క, వధే=చంపుటయందు, ధృతః=స్థిరచిత్తుడు, అభవత్=ఆయెను.

తా. పరాక్రమవంతుడైన ఆ రాముడు మూడు పర్యాయములు ఆచమనము చేసి పవిత్రుడై సూర్యుణ్ణి చూచి, ఆదిత్యహృదయమును జపించి, గొప్ప సంతోషమును పొందెను. ధనస్సు గ్రహించి రావణుని చూచి సంతోషించిన మనస్సుతో యుద్ధమునకై వచ్చెను. సర్వప్రయత్నములచేత ఆతనిని చంపుటకు నిశ్చయించుకొనెను.

29, 30

మూ. అథ రవిరవదన్నిరీక్ష్య రామం
ముదితమనాః పరమం ప్రహృష్యమాణః,
నిశిచరపతిసంక్షయం విదిత్వా
సురగణమధ్యగతో వచస్త్వరేతి. 31

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే పఞ్చోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ముదితమనాః=సంతోషించిన మనస్సు గల, రవిః=సూర్యుడు, పరమ్=మిక్కిలి, ప్రహృష్యమాణః=రోమాంచవంతుడగుచు, రామమ్=రాముణ్ణి, నిరీక్ష్య=చూచి, నిశిచరపతిసంక్షయమ్=రావణుని మరణము, విదిత్వా=తెలిసికొని, సురగణమధ్యగతః=దేవతాగణమధ్యమునం దున్నవాడై, త్వర=తొందరపడుము, ఇతి=అని, వచః=వచనమును, అవదత్=పలికెను.

తా. అప్పుడు సంతోషించిన సూర్యుడు రోమాంచము కలిగిన శరీరముతో దేవగణము మధ్య నిలచి, రాముణ్ణి చూచి, రావణుడు మరణింపనున్నా డని తెలిసికొని (లేదా రావణుడు మరణించు నట్లు అనుగ్రహించి) "తొందరపడుము" అని పలికెను.

31

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఐదవ సర్గ సమాప్తము.